రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకోబోయిన శివకుమార్‌ను రక్షించి ప్రక్కకు తీసుకువచ్చాడు ఆషా.

"నన్నొదులు.... నేను చావాలి" అని బిగ్గరగా అరిచాడు శివ.

"ఎందుకు.... ఎందుకు చావాలనుకుంటున్నావు?"

"బ్రతుకు మీద విసిగాను రోత పుట్టింది. యూనివరిసిటీ ఇచ్చిన డిగ్రీ నాకు తిండి పెట్టలేకపోయింది. ఎంతో కష్టపడి సంపాదించిన గోల్డు మెడల్ నన్ను బ్రతికించలేక పోయింది.... ఎందుకీ జీవితం" నిరాశా నిస్పృహలు నిండిన గొంతుకతో అన్నాడు శివ.

# స్వర్ణకంకణం

## కొడాలి సాంబశివరావు



ఆషా సానుభూతిగా నవ్వాడు.

"అయితే నీసమస్య నిరుద్యోగసమస్య అన్నమాట—"

"అవును. రెండేళ్ళు తిరిగి తిరిగి మనసు-శరీరం అలసిపోయాయి. ఎక్కడ కెళ్ళినా నాకు నిరాశే ఎదురయింది...."

"అందుకని ఇరవై ఐదు ఏళ్ళ వచ్చని జీవితాన్ని రైలు పట్టాల క్రిందపెట్టి బలి తీసుకుంటావా? ఇంత చదివానన్నావు. అలాంటి నిర్ణయం తీసుకోవడానికి సిగ్గనిపించలేదూ? జీవితం జీవించడానికి గానీ,

చావడానికి కాదు. నీ చదువుకు తగిన ఉద్యోగం రాలేదని నువ్వు చావదలిచావు. కట్నం ఇవ్వలేని స్థితిలో ఓ కన్నె పిల్ల తనకిక పెళ్ళి కాలేదని చావదలుచుకుం టుంది. ప్రేమించినవ్యక్తి మోసంచేయగా, జీవితంలో దగాపడ్డానని ఓ లదడి బావిలో దూకాలను కుంటుంది.

"అత్త ఆరళ్ళు భరించలేని కోడలు ఉరి పోసుకుందామనుకుంటుంది.

భర్త దుర్మార్గాన్ని భరించలేని భార్య కూడా అలాంటి పనే చేద్దామనుకుంటుంది.

ఇవన్నీ ఆత్మహత్యలే! ఇందరు ఇలా తమకు జీవితంలో అన్యాయం జరిగిందని దగాపడ్డామని వరసగా చచ్చిపోతూ వుంటే సమస్యలు పరిష్కరింపబడతాయా ?

ఇవన్నీ ఏ ఇంటికో సంబంధించిన సమస్యలుకావు. ఏ ఒక్కవ్యక్తికో వర్తిం చిన సమస్యలు కావు దేశ వ్యాప్తంగా, ఇంటింటా, ఉన్నవే!

ఏ సమస్యకూ చావు పరిష్కారం కాదు. పిరికివాళ్ళు అలా చేస్తారు. నువ్వు చదువుకున్నావు వివేకముంది. నీ జీవి తాన్ని నువ్వే దిద్దుకోవాలి. జీవితంతో పోరాడాలి. కడుపుకింత తిండి సంపాదించు కోవడం ఏమంత సమస్య కాదు. కష్టపడి పనిచేసేవాడికిఎప్పుడూతిండిదొరుకుతుంది. ఆ పని కూడా ఎవరో ఇవ్వాలను కోవడం- ఇవ్వలేదని నిందించడం అసమర్థత!

ఎవరి పని వాళ్ళే వెతుక్కోవాలి. ఎవరి జీవితాన్ని వాళ్ళే దిద్దుకోవాలి.

"నువ్వు బ్రతకలేక చద్దామనుకున్నావు. నేను నిన్ను చావనివ్వను. నాతోరా. నీకు పని కల్పిస్తాను". అని ఆషా బలవంతాన శివను తన గదికి లాక్కుపోయాడు.

అది చాలా చిన్నగది. ఆ గదినిండా బ్రెష్షులు, రంగులు, కుంచెలు, వాటర్ కలర్స్ గొట్టాలు చిందరవందర పడి వున్నాయి. అదొక ఆర్టిస్టు గదని చూడ గానే గ్రహించవచ్చు.

"ఇదే నా విశాల సామ్రాజ్యం. దీంట్లోనే నేను హాయిగా, స్వేచ్ఛగా, ఉన్నతంగా బ్రతుకుతున్నాను" అన్నాడు ఆషా గర్వంగా.

"అంటే నువ్వు ఆర్టిస్టువా?"

"కాదు. తిండికోసం ఈ పని నేర్చు కున్నాను షాపులకు బోర్డులు వ్రాయడం. గోడలమీద పార్టీల వాళ్ళకు స్లోగన్స్ రాయడం, ఇలాంటి చిన్న చిన్న పనులు చేస్తూ నా పొట్ట పోసుకుంటున్నాను. నా ఒంటరి జీవితం నన్నెప్పుడూ నిరాశా నిస్పృహలకు లోను చేయలేదు

మనిషికి తృప్తి కావాలి. అది మన సులోనే వుంది. అందుకే నేను ఏది వున్నా లేకున్నా దండిగా వున్నదాంట్లోనే తృప్తిని వెదుక్కుంటూ ధైర్యంగా స్వతంత్రంగా బ్రతగ్గలుగుతున్నాను. ఇప్పుడు చెప్పు. ఈ విద్య నీకూడా

# ఔదార్యం

ఓ.ఆర్.కె.రావ్




ఇంటి ఎదురుగా ఏదో డెలివరీ వేన్ ఆగింది. 'ఇంత ఉదయాన్నే ఎవరికి చెప్మా' అని ఆలోచిస్తూండగా దాంట్లోంచి ఇద్దరు వ్యక్తులు గేటు తీసుకుని లోపలికి ప్రవేశించారు. "రావుగారుమీరేనా'అన్నారు 'అవున'న్నాను. ఇంటినంబరుఏదాఅన్నారు. తల ఊపాను. అంతే మాపైనా వినిపించు కోకుండా వేన్ దగ్గరకి వెళ్ళిపోయారు. అయిదు నిమిషాలైనా రాకపోతే స్నానం చెయ్యడానికి వెళ్ళాను. స్నానం చేసి పైకి వచ్చి చూద్దునుకదా! హాలునిండా సామాన్లు పరచి వున్నాయి. రెండు పదహారు కె.జీ.ల ఓ. కె. ఆయిల్ డబ్బాలు, పదహారు కె.జీ.ల డాల్డా డబ్బా, రెండు బస్తాల బియ్యం, బస్తా పంచదార—నా తల తిరిగి పోయింది. 'లక్ష్మీ' అని ఒక్క గావుకేక పెట్టాను. వంటింటిలోంచి ఊడి పడింది ముసి ముసి నవ్వులతో నా శ్రీమతి. 'ఎంత కాలానికండి. సంవత్సరానికి సరిపడా వస్తు వులు వేయించుకున్నది. పోరగా, పోరగా యిప్పటికి నా కోరిక నెరవేర్చారు. వచ్చే వాళ్ళు, పోయే వాళ్ళు. వాళ్ళని ఆదరించక మానలేం. నెలాఖరొస్తోందంటే నాకుచచ్చి నంత భయం. అన్నీ నిండు కుంటాయి. ఏదైనా కావాలని అడిగితే మీరువిసుక్కుం టారు. మీకు, మీ పిల్లలకి రేపటి నుంచి మీకిష్టమైన వంటలు, పిండి వంటలు చేసి పెడతాను కాని....ఇంతకీ బోనస్‌గాని యిచ్చారా ఏమిటి' అంది. అంతే కుప్ప కూలిపోయాను. ఆఫీసుకి వేళయిపోయిం దని భోజనమైనా చెయ్యకుండా పరుగెత్తాను. రిజర్వుబాంకి ఇన్స్పెక్షన్ మూలానా యింటికి వచ్చే సరికి రాత్రి ఏడుగంట లైంది. శ్రీమతి కుర్చీలో ఒక మూల దీనంగా కూర్చునుంది. హాలు ఖాళీగావుంది. నేనేం మాట్లాడ లేదు. బట్టలు మార్చుకుం టుండగా చెప్పింది శ్రీమతి 'ఏమండీ! ఆ సామాను మనకి కాదట. మీరు వెళ్ళిన తరువాత వేన్ వాళ్ళు వచ్చి సామానంతా తీసుకు పోయారు.' చెప్తూఏడుపులంకించు కుంది. అప్పుడర్థమైంది నాకు ప్రక్క వీధిలో వున్న రావుగారికి ఆ సామానై వుంటుందని. వాళ్ళమ్మాయికి మరుసటి దినం నిశ్చితార్థం

'ఎందుకలా ఏడుస్తావ్. ఆ సామాన్లు మనకి కావు. ఏదో పొరపాటైంది. పట్టుకు పోయారు. అంతే కదా!' అన్నాడు.

'అది కాదండీ వచ్చిన వేన్ వాళ్ళకి సామాను దింపినప్పుడు పదహేను రూపా యిలు టిప్పు యిచ్చాను. ఆ డబ్బుంటే వారం రోజులకి సరిపడే కూరలు వచ్చేవి కదా. అదే నా దుఃఖం" అంది.

శ్రీమతిని ఎలా ఓదార్చాలో తెలీలేదు.




నేర్పుతాను. నీవూ బ్రతకవచ్చు. ఇదేమీ బ్రహ్మ విద్య కాదు నాలుగు రోజులు పట్టుదలతో సాధన చేస్తేచాలు. బ్రతకడానికో మార్గం దొరుకుతుంది- ఏమంటావు ?" అని అడిగాడు ఆషా.

శివ కళ్ళు మెరిశాయి. అతని మాటలు శివలో కొత్త ఊపిరిని పోశాయి.

"నేను... ఆర్టిస్టును. చదువుకునే రోజుల్లో హాబీగా ఎన్నో చిత్రాల్ని గీశాను. కళ పట్లనాలో ఆసక్తి ఎంతో వుంది, కానీ జీవనపోరాటంలో అవన్నీ మర్చిపోయాను. ఈ రోజు నువ్వు అవకాశం కల్పిస్తానంటున్నావు. ఇక నేను బ్రతగ్గలను. చాలు నీ అండతో నేను బ్రతుకుతాను— నీకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి...."

అతని మాటలకు ఆషా రవ్వంత చకితుడయి వెంటనే చిరునవ్వుతో అతని భుజం తడుతూ "మరింకేం-నువ్వు అచ్చమైన ఆర్టిస్టు వన్నమాట. సరే. ఇక నీ జీవితంలో 'చావు' అన్న పదానికి తావు లేదు. ఈ క్షణం నుంచి మనం స్నేహితులం. మన మధ్య కృతజ్ఞతలు-ఋణాలు అనవసరం. పని చేసుకుంటూ పోదాం. వచ్చిన దాంతో సమంగా బ్రతుకుదాం" అన్నాడు ప్రోత్సాహకరంగా.

ఆషా మంచి తనానికి, ఆలంబనకు మనసులోనే కృతజ్ఞతలు అర్పించాడు శివ.

అప్పటి నుంచి శివ మారిపోయాడు. కొత్త జీవితాన్ని ప్రారంభించాడు.

ఏనాడో తనలో దాగిన కళాతృష్ణను. పిపాసను చిత్రాల్లోపొదిగి దేశవ్యాపంగా తన శక్తిని ప్రదర్శించి-తద్వారా బ్రతకాలన్న నిశ్చయానికి వచ్చాడు.

కానీ ఆషా అతని ఆలోచనల్ని విని ఇలా అన్నాడు. "అలాంటి పిచ్చి ఆశల్ని నమ్ముకోకు. నిజమైన కళకు గుర్తింపు ఏనాడో పోయింది. ముందు మనం బ్రతకాలి. బ్రతకాలంటే తిండి కావాలి. తిండి కావాలంటే డబ్బు కావాలి. డబ్బెలా వస్తుంది ? ఆ విషయాల్ని ఆలోచించాలి. బొంగరం తిరగాలంటే తాడు కావాలి ఈ బ్రతుకు బొంగరంలా తిరగాలంటే డబ్బు కావాలి. డబ్బు చుట్టూ ప్రపంచం-ప్రపంచం చుట్టూ డబ్బు- గిరగిరా బొంగరంలా తిరుగుతున్నాయి."

"డబ్బు అనే తాడు చేతిలో వున్నంత కాలం ఈ బ్రతుకు బొంగరం సజావుగా తిరుగుతుంది. నీ పిచ్చి ఆలోచనల్ని కట్టిపెట్టి నేను చెప్పి నట్లు చేయ్. పుష్కలంగా డబ్బు సంపాదించవచ్చు" అని కొన్ని సెక్సు బొమ్మలు చూపించాడు.

"ఇలాంటివి నువ్వు కుప్పలు తెప్పలుగా గీసిపారేయి. నేను వీటిని క్యాష్ చేస్తాను" అన్నాడు ఆషా.

శివ అసహ్యకరంగా, జుగుప్సాకరంగా వున్న ఆ బొమ్మల్ని చూసి ముఖం చిట్లించాడు. 'నా వల్ల కాదు. నేను ఇలాంటి నీచానికి దిగజారి నా కళకు అన్యాయం చేయలేను" అన్నాడు.

తెలివి హీనుడ్ని చూసి తెలివి పరుడు నవ్వినట్లు నవ్వాడు ఆషా.

"నీలో ఇంత మూర్ఖత్వం వుందిగనకే చచ్చిపోదలిచావు. కళకు అన్యాయం చేయలేవా ? మరి జీవితాన్ని ఎలా నాశనం చేసుకోదలిచావు ? అయినా ఈ కళ నీకు కూడుపెట్టదు. ఇది తప్పువనిఅని ఎందుకనుకోవాలి. ఈ లోకంలో ఎందరో ఎన్నో వృత్తుల్ని చేపట్టి రకరకాలుగా బ్రతుకుతున్నారు. శవాల్ని అమ్ముకుని కొందరు బ్రతుకుతున్నారు. స్త్రీని భోగ వస్తువుగా ఉపయోగించి కొందరు, దోపిడీలు, దొంగతనాలు చేసి కొందరు... ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సమాజంలో ప్రతి మనిషి ఏదో ఒక రకంగా బ్రతుకుతూనే వున్నారు.

"నీతి నియమాలు- కళాపోషణ అని మడిగట్టుకుని కూర్చుంటే బ్రతకలేము బ్రదర్. మానవ బలహీనత మీద దెబ్బ కొట్టే ఈ సెక్సు బొమ్మల్ని మార్కెట్లోకి పంపితే హాట్ కేకుల్లా అమ్ముడుపోతాయి. అనవసరంగా పిచ్చి ఆలోచనలతో మనసు పాడు చేసుకోకు. నేను చెప్పినట్లు చేయి. సంవత్సరం తిరిగే సరికల్లా మనం లక్షాధికారులం అవుతాం" అని అతన్ని ఆజ్ఞాపిస్తున్నట్లు బలవంతాన ఆ వృత్తిలోకి దించాడు ఆషా.

మనసును చంపుకొని శివ రాజీపడి పోయాడు.

రేయింబవళ్ళు విచ్చల విడిగా పచ్చి



విష్ణు చక్రాలను వెలిగించున వేళ
చెలువొప్ప బాలకృష్ణుల విధాన
రైతు బిడ్డలు పౌరుష జ్యోతులై రి
ప్రధిత దీపావళీ మహాపర్వ వేళ

ఫొటో : యం. వి. యస్..

ళ్ళంగారాన్ని వొలకబోసే చిత్రాల్ని అనేకం గీశాడు. గీస్తూనే వున్నాడు. ఏదో కసి! ఎవరి మీదనో చెప్పలేని కసి!

శివ చిత్రాలు కసిగా గీసి పారేస్తున్నాడు.

ఆషా చకచకా వాటిని అమ్మేస్తున్నాడు. వందల్లోంచి వేలల్లోకి వసూలు తీసిన ఆదాయం.... ఈనాడు లక్షలదాకా పాకింది. ఆ చిన్న గది రెండు గదులయ్యాయి— రెండు మూడు— నాలుగు గదుల ఇంటికి మారారు. ఆషా చాలా తెలివి పరుడు. బయట ఆర్టిస్టు అని బోర్డు పెట్టి తెరమరుగున సెక్సు బొమ్మల వ్యాపారాన్ని చాలా సమర్థవంతంగా నడుపుతున్నాడు. తమ ఆఫీసుమీద పోలీసుల కళ్ళుబడకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకున్నాడు.

సెక్సు పట్ల కుతూహలం-వ్యామోహం లేని మనిషి లేడు.

అందుకే ఆ బొమ్మలు అంతంత రేట్లు పెట్టికొని తమ పడకగదుల్లో దాచుకొని చూసుకొని మురిసిపోతున్నారు.

స్త్రీ నగ్నత్వాన్ని వివిధ భంగిమల్లో గీస్తున్న శివకు- వందల కొద్దీ గీసి గీసి విసిగిపోయాడు. నాలుగు గోడల మధ్య ఆధునిక సౌకర్యాలు ఎన్ని అమర్చినా, తనకు తృప్తి లేదు. కడుపు నిండుతుంది. కానీ ఆనందం లేదు.

ఒక రోజు శివ ఆషాతో అన్నాడు.

"నీ పేరు ఆషానా— లేక ఆశానా?"


"నా అసలు పేరు ఎప్పుడో మరిచిపోయాను. ఈ వృత్తిలోకి రాకముందు ఎన్నో విద్యలు ప్రదర్శించి- ఎక్కడి క్కడ వెంకట మహాలక్ష్మి అని బ్రతికే వాడ్ని. పరిచయస్తులు- తెలిసిన వాళ్ళు నవ్వుతూ నన్ను 'ఆషాఢభూతి'గా మార్చారు. చివరకు ఆషాగా మిగిలాను. ఇప్పుడు ఆశతో- రూపాయల వేటలో పడ్డాము. ఘనవిజయం సాధించాము. ఇంకో సంవత్సరం మన వ్యాపారం ఇలాగే కొనసాగితే సొంత ఇల్లు, కారు, బ్యాంకి బ్యాలెన్సు అమర్చుకోవచ్చు. చక్కగా అప్పుడు పెళ్ళి చేసుకుని జీవితంలో స్థిరపడిపోవచ్చు. ఏమంటావ్?" అని ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు ఆషా.

ఆ మాటలు రుచించలేదు శివకు.

"ఏమో! అలాంటి ఆశలు నాకు లేవు. పని చేస్తున్నందుకు తిండి పెడుతున్నావు. చచ్చిపోదామనుకున్న వాడిని బ్రతికించి ఊపిరిపోశావు. నువ్వు చెప్పిన వృత్తిలో ఆత్మను చంపుకున్నాను. కానీ.... ఆషా ప్లీజ్ నా చిన్న కోరిక తీర్చు" అని ప్రాధేయపడ్డాడు శివ.

"ఏమిటది? చెప్పు. తీరుస్తాను" హామీ ఇచ్చాడు ఆషా.

"నాకు ఒక్క నాలుగురోజులు స్వేచ్ఛ నివ్వు. నాలో కళాతృష్ణ తీర్చుకుంటాను. ఈ పాడు బొమ్మలు గీసి నామనసు విసిగిపోయింది. నాకోసం నా పిపాసను రంగరించి నాతృప్తికోసం ఒక్క మంచి కళాఖండాన్ని గీసుకుంటాను. దాన్ని ఎవరూ కొనకపోయినా ఫర్వాలేదు. అసలు దాన్ని అమ్మడానికి కాదు. నాతృప్తి కోసం గీసుకుంటాను. ఒక్క నాలుగురోజులు స్వేచ్ఛనివ్వు చాలు. ఈ జీవితంలో ఆ చిన్న కోరిక తీర్చుకోనీ-"




"ఓ.కే అలాగే గీసుకో. నిన్ను బాధపెట్టడం నా అభిమతం కాదు. నీకెలాంటి డిస్టర్బెన్స్ కలగనివ్వను. కేరీఆన్-" అని ప్రోత్సాహంగా భుజంతట్టి వెళ్ళిపోయాడు ఆషా.

శివకు కొత్త శక్తి-ఆసక్తి వచ్చేసింది. స్వేచ్ఛ దొరికింది.

చకచకా కుంచెలు, బ్రష్షులు కడుక్కుని తన మనసులో రగులుతున్న కళాపిపాసకు రంగులుదిద్దాడు. తన హృదయంలో మండుతున్న భావానికి సజీవరూపం పోసాడు. ఒకటి....రెండు....వరుసగా నాలుగురోజులు నిద్రాహారాలు మాని, ఏకాగ్రతతో అద్భుతమైన చిత్రాన్ని చిత్రించాడు శివ. పూర్తిచేసి ఆ చిత్రాన్ని చూసుకుని ఎంతో మురిసిపోయాడు. ఏదో ఘనవిజయం సాధించినంత సంబరపడిపోయాడు.

ఆషావచ్చి ఆ చిత్రాన్నిచూసి దిగ్భ్రమ చెందాడు.

సెక్సుబొమ్మలుగీసే ఇతనిలో ఇంతటి కళాశక్తి వున్నదా! ఎంత అద్భుతంగా గీసాడు అని ఆశ్చర్యపోయాడు క్షణకాలం. ఈర్ష్య కూడా మనసులో పాము పిల్లలా ఒక్కక్షణం కదిలింది.

"శివా! నీ చిత్రం అద్భుతంగా వుంది. ఇంత గొప్ప కళాసృష్టి చేసిన నీకు ఎలా అభినందనలు తెలపాలో అర్థం కావడం లేదు. అభినందనలు కాదు నీ చేతికి అదే ఇంతటి మహోన్నతమైన చిత్రరాజాన్ని గీసిన నీ చేతికి స్వర్ణ కంకణం తొడుగుతాను. నువ్వు చాలా గొప్పచిత్రకారుడివి...." అంటూ ఉక్కిరి బిక్కిరి అయిన ఆనందంతో శివ చేయి అందుకుని ముద్దుపెట్టుకున్నాడు.

తన కృషిని మెచ్చుకున్నందుకు శివ పొంగిపోయాడు.

మరుదినం ఆషా వచ్చి "శివా! రా లోపలకు వెళదాం. నీ కోసం మేలిమి బంగారంతో స్వర్ణకంకణం తయారు చేయించి తెచ్చాను. ఎన్ని కంకణాలు తొడిగినా, ఎంత పొగిడినా నీ గొప్పదనానికి గీటురాళ్ళు కావు కానీ,నా సంతృప్తి కోసం—" అంటూ ఆప్యాయంగా శివను ప్రక్క గదిలోకి తీసుకెళ్ళాడు ఆషా.

లోనికి రాగానే తలుపులు మూసేసి-

బీరువా తెరిచాడు ఆషా.

ఆశగా, సంతృప్తిగా తన చేతికి తొడగబోయే స్వర్ణకంకణం కోసం ఎదురు చూస్తూ నిలుచున్నాడు శివ.

బీరువాలోంచి తీసిన వస్తువును వెనక్కి దాచి నవ్వుతూ "అద్భుతమైన కళాఖండాన్ని చిత్రించిన నీ అపురూపమైన చేతిని ముందుకు చాపు శివా!" అన్నాడు ఆషా.

అతని ఆత్మీయతకు- అభిమానానికి ముగ్ధుడై ఆనందంగా తన చేతిని ముందు జరిపాడు శివ.

అంతే! రెండు క్షణాల్లో.... భయంకరమైన అరుపు! శివ చేయి కత్తివేటుకు తెగి పడింది. రక్తం జివ్వున చిమ్మింది. క్రింద పడిపోయాడు శివ.

ఆర్తనాదం లాంటి ఏడుపుతో "ఆషా! ఎందుకు.... ఎందుకు ఇలాంటి పని చేశావు....? ఇదేనా నీవు నాకు చేస్తానన్న సన్మానం? దుర్మార్గుడా! స్వర్ణకంకణం తొడుగుతానని చెయ్యి నరికేస్తావా? చెప్పు ... ఎందుకు.... చేశావు "ఈ పని?" బాధతో విలవిల్లాడిపోతూ అడిగాడు శివ.

రక్తసిక్తమైన కత్తిని అవతల గిరాటేసి కర్చీఫ్‌తో చేతులు తుడుచుకుంటూ ఆషా హేళనగా, వికృతంగా నవ్వాడు.

"నీకు నాలుగురోజులు స్వేచ్ఛ ఇస్తే అద్భుతమైన చిత్రాన్ని గీశావు నిజంగా అది అపురూపమైన కళాఖండమే! నువ్వు కూడా గొప్ప ఆర్టిస్టువే. ఒప్పుకుంటాను. అది ఏ ఫారినర్ దృష్టిలోనో పడితే వేలు కాదు.... లక్షల డాలర్లకు అమ్ముడు పోతుంది. ఎన్ని సెక్సుబొమ్మలు అమ్మితే అంత సొమ్ము వస్తుంది?

ఈ సమాజంలోకి నీకు స్వేచ్ఛ ఇచ్చి పంపిస్తే ఇలాంటి చిత్రాల్ని వందల కొద్దీ గీస్తావు. అప్పుడు ఈ చిత్రానికి విలువ పడిపోతుంది. ఒక్క అపురూపమైన చిత్రముంటేనే దానికి విలువ పెరిగేది. నీ చేతి నుంచి మరో చిత్రం రాకూడదు. అందుకే నీ చేతిని నరికేశాను."

"దుర్మార్గుడా! ఎంత స్వార్థం?"

"స్వార్థం లేనిది ఎవరికిరా పిచ్చివాడా? మనిషంటేనే స్వార్థానికి మరోపేరు. చావాలనుకున్న నిన్ను రక్షించింది బ్రతికించడానికి కాదు. నీ ద్వారా నేను బ్రతుకు దామని. వ్యాపార దక్షత- తెలివి వున్నవాడు ఎవరైనా ఇలాగే చేస్తారు. ఇక నీ అవసరం తీరిపోయింది...." అని నవ్వాడు ఆషా.

ఆ నవ్వు విషపూరితంగా వుంది. శివ గుండెలు పగిలిపోయాయి. దుఃఖంతో బాధతో తల్లడిల్లిపోతూ "ఇలా నీ స్వార్థం కోసం నా చేతిని నరికేసి సగం మనిషిగా ఎందుకు బ్రతకించడం ఆ కత్తితోనే నా గొంతు నరికేసేయి.... నేనీ బాధ భరించలేను.... ఆ పని కూడా చేసి పుణ్యం కట్టుకో" అన్నాడు శివ.

"అమ్మో! నేనంత తెలివి హీనుడ్ని కాను. నిన్ను పూర్తిగా చంపేస్తే పోలీసులు నన్ను పట్టి జైల్లో తోస్తారు. అలాంటి మూర్ఖపు పనులు చేయను. ఇప్పుడేం చేస్తానో తెలుసా? యాక్సిడెంటులో నీ చేయి పోయిందని ప్రచారం చేసి నేను నిన్ను హాస్పిటల్‌కు తీసికెళ్ళి కట్టు కట్టించి పది మంది ముందు సానుభూతిని ప్రకటిస్తాను. ఆ తరువాత నిన్ను సమాజంలోకి స్వేచ్ఛగా వదిలేస్తాను. ఇక చస్తావో- లేక నా దగ్గర నేర్చుకున్న గుణపాఠంతో నువ్వూ ఇలాగే బ్రతుకుతావో నిర్ణయం నీకే వదిలేస్తున్నాను" అన్నాడు గర్వంగా ఆషా.

అప్పటికే బాధను భరించే శక్తి కోల్పోయిన శివ ఆ మాటలకు తట్టుకోలేక స్పృహ తప్పి ప్రక్కకు వాల్చేడు!

*

# మహాభవనం కూలుతోంది!

మహాభవనం కూలుతోంది
చేతులెత్తి దీనిని ఆపలేము
అయినా దూరంగా జరిగిపోలేము!
ప్రముఖ వ్యాపార వేత్తలు
రాజ కళాపోషకులు
భూస్వాములు, ధనస్వాములు
ఏమీలేని శ్రామికులు, పసికందులు
భవనంలోపల చిక్కుకొన్నారు!
ప్రఖ్యాతి బడసిన ఇంజనీర్లు
సిరిమగువను చెరపట్టిన కంట్రాక్టర్లు
రాళ్ళ కిందనలుగుతున్ననలుగుతున్నారు
భయంధూళి! భయంధూళి!!
ఆర్తనాదాల పెనుగర్జన
ఆకల్లాడితే అనంతశోక పరితప్త వేదనలు!
మాటలు ఢీకొని భవన ప్రాంగణంలో
ఫెటిల్లు మంటున్నాయి!
అరుపులు ఇనప స్తంభాల్లా
కూలుతున్నాయి
పెరిగిన ఆశలు, తరగని ఆకలి, ఎదుగుతున్న యౌవ్వనాలు,
అరవిచ్చిన లేత పెదాలు
అన్నీ నిశ్చలించిన విగతజీవుల
దుర్గతికి చలించక
నిష్పూచీగా ప్రవహించబోయిన కావేరి
తొట్రుపడి సుళ్ళు తిరిగింది!
అలలు అలలుగా వీస్తున్న గాలి
రిమ్మ తెగులుసోకినట్టు ముడుచుకు పోయింది!

—శశికాంత్ శాతకర్ణి